

జాతీయ తెలుగు దినపత్రిక

# తెహల్కా

ప్రతి వార్త సంచలనం




హైదరాబాద్, విజయవాడ | మంగళవారం | 21-04-2026 | పేజీలు : 6



2లో

## అమెరికాను నమ్మలేం.. రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు: ఇరాన్

- అమెరికా వైరుధ్యపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శ
- ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేయడమే ఇందుకు నిదర్శనమన్న ఇరాన్
- అమెరికాపై నమ్మకం లోపించిందని, జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత అని స్పష్టం



## కాళేశ్వరంపై సీబీఐ విచారణ విషయంలో

# అడుగు ముందుకు పడుతోంది

- మేడిగడ్డ వద్ద పియర్స్ వద్ద శాంపిళ్ల సేకరణను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- డ్రోన్ బేస్డ్ జీపీఆర్ టెస్ట్‌కు సంబంధించి సీఎంకు వివరించిన అధికారులు
- సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పరిస్థితిపై సమీక్షించామన్న సీఎం రేవంత్ రెడ్డి



మూడు బ్యారేజీల పరిస్థితిపై అధ్యయనం చేసిన అధికారులతో చర్చించామని తెలిపారు. కాళేశ్వరం వద్ద ఎల్ అండ్ టీ గెస్ట్‌హౌస్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల లోపాలపై ఎలా ముందుకెళ్లాలో ఒక స్పష్టత వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారం ఉందని అన్నారు. ఇకనుంచి జరిగే ప్రతీ పనిలో ఎన్‌డీఎస్‌ఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని, ప్రతీ పనిలో ఎన్‌డీఎస్‌ఏ అనుమతి తీసుకుని పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు

# భారత్-కొరియా మధ్య వాణిజ్యం

**భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలకు ప్రజాస్వామ్య విలువలే పునాదని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి**



భౌగోళిక రాజకీయ అస్థిరతల దృష్ట్యా, పెరుగుతున్న వాణిజ్య అంతరాయాల నేపథ్యంలో భారత్- దక్షిణ కొరియాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇరు దేశాల మధ్య ఉన్న జజుబాూ (సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం) చర్చలు ప్రారంభించడానికి అంగీకరించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్‌ల మధ్య జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయాన్ని ప్రకటించాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం కలిసి పనిచేయాలని కూడా ఇరుపక్షాలు తీర్మానించాయి. మూడురోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన మిగతా 2లో



3లో

## బీజేపీకి లొంగిపోయిన అన్నాడీఎంకే- తమిళనాడును పాలించాలనే ఉద్దేశంతో RSS

- అవినీతి కారణంగా ఏఐఏడీఎంకే బీజేపీకి లొంగిపోయిందన్న రాహుల్
- తమిళ సంస్కృతి, భాషను కాపాడేందుకు డీఎంకేఉకాంగ్రెస్ కట్టుబడి ఉన్నాయని వ్యాఖ్య
- మణిపుర్ ఉద్రిక్తతలపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు

# హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉంది



2లో

- హరీశ్ రావు మానసిక వేదనతో బాధపడుతున్నారన్న తుమ్మల
- జరుగుతున్న అవమానాలవల్లే ఆయన స్థితి ఇలా తయారైందని వ్యాఖ్య
- బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయినా అహంకారం తగ్గలేదని విమర్శ



2లో

# నేతాజీపై పదేపదే పిటిషన్లా?: సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

- నేతాజీపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని కొట్టివేసిన సుప్రీంకోర్టు
- నేతాజీని 'జాతీయ పుత్రుడిగా' ప్రకటించాలన్న వినతి తిరస్కరణ
- పదేపదే ఇలాంటి పిటిషన్లు వేయొద్దని పిటిషనర్‌కు తీవ్ర హెచ్చరిక
- చారిత్రక అంశాలపై తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన ధర్మాసనం
- గతంలో నేతాజీ అస్థికలపైనా ఇలాంటి పిటిషన్‌ను తిరస్కరించిన వైనం

## డీఎంకే పాలనలో ప్రజల మధ్య విద్వేషాలు రగిల్చారు: కోయంబత్తూరులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం



2లో

- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబు
- కోయంబత్తూరులో స్థానిక వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో సమావేశం
- డీఎంకే, దాని మిత్రపక్షాల వైఖరిపై విమర్శల వర్షం
- డీఎంకే పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శలు
- ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని గెలిపించాలని పిలుపు

## 20 నెలలు నా ఉసురు పోసుకున్నారు.. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో జీవన్ రెడ్డి భావోద్వేగం

క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఇన్నేళ్లు కాంగ్రెస్ పార్టీలో కొనసాగానని తెలిపారు. కానీ 20 మాసాలు నా ఉసురుపోసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతకాలం ఈ మానసిక క్షోభ భరించాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ బలోపేతానికి నాలుగు దశబ్దాలు పోరాడితే చివరకు దక్కింది ఏంటి.. నా జీవితం చివరి దశలో ఈ మానసిక్ష క్షోభ ఏంటని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమయంలో కేసీఆర్ నాకు చెయ్యందించి అండగా ఉన్నారని తెలిపారు. జగిత్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. కేసీఆర్ గులాబీ మిగతా 3లో



# బీఆర్ఎస్ పార్టీలో చేరిన జీవన్ రెడ్డి... కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్

- జగిత్యాల బహిరంగ సభలో కారు ఎక్కిన జీవన్ రెడ్డి
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శ
- ఈరోజు కేసీఆర్ వస్తున్నారనే మేడిగడ్డకు రేవంత్ రెడ్డి వచ్చారని ఆగ్రహం



జగిత్యాల మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు 40 మంది తన ముఖ్య అనుచరులతో కలిసి ఆయన 'కారు' ఎక్కారు. ఈ సభకు జగిత్యాల నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, మిగతా 2లో



2లో

# బీఆర్ఎస్ రాగానే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తాం : కేసీఆర్

**నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావను.. రేవంత్ రెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్**

హైడ్రా తెచ్చింది కాక దాన్ని జిల్లాలకూ తెస్తామంటున్నారని, బీఆర్ఎస్ రాగానే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామని, పనికిమాలిన హైడ్రాను పీకేసేందుకే తొలి సంతకం పెడతాని కేసీఆర్ తెలిపారు. మూసీని సక్కగ చేయాల్సిందే ఎవరూ కాదనరని, మూసీని సక్కగ చేయాలంటే 10 వేల ఇళ్లు కూల్చాలా? అని ప్రశ్నించారు. మూసీ పేరుతో భూములు కబ్జా పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

# లోయలో పడ్డ బస్సు



2లో

- 15మంది మృతి- పలువురికి గాయాలు
- జమ్మూకశ్మీర్‌లో బస్సు ప్రమాదం
- అనేకమంది మృతి- స్పందించిన లెఫ్టినెంట్ గవర్నర్, సీఎం- ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని మోదీ

# భారత్‌లో తొలి వ్యాక్సిన్‌కు గ్రీన్ సిగ్నల్

- డెంగీ నివారణకు భారత్‌లో తొలి వ్యాక్సిన్‌కు ఆమోదం
- జపాన్ సంస్థ అభివృద్ధి చేసిన 'క్యూడెంగా' టీకాకు పచ్చజెండా
- హైదరాబాద్‌లోని బయోలాజికల్ ఇ సంస్థలో ఉత్పత్తి
- 4 నుంచి 60 ఏళ్ల వయసు వారికి రెండు డోసుల వ్యాక్సిన్



3లో

# 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు భారత్-కొరియా మధ్య వాణిజ్యం : మోదీ

దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌తో ప్రధాని మోదీ దిల్లీలో సమావేశమయ్యారు. సెమీ కండక్టర్ల తయారీ, రక్షణ రంగం, హరిత ఇంధనం, సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం వంటి అంశాలపై ఇరు దేశాధినేతలు చర్చలు జరిపారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలకు ప్రజాస్వామ్య విలువలే పునాదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన అనేవి ఇరు దేశాల డీఎన్‌ఏలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఇరు దేశాల చర్చల అనంతరం మీడియా సమావేశంలో మట్లాడిన ప్రధాని, భారత్-దక్షిణ కొరియా మైత్రి ప్రపంచానికి శాంతి, స్థిరత్వ సందేశాన్ని ఇస్తుందని మోదీ అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సమగ్ర వృద్ధి కోసం ఇరు దేశాలు ఒకే విధమైన దృక్పథాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. గత దశాబ్ద కాలంలో ఇరు దేశాల బంధం మరింత క్రియాశీలకంగా మారిందని వివరించారు. ప్రతి రంగంలోనూ కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటూ రెండు దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని మోదీ స్పష్టం చేశారు.

"భారత్-కొరియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 27 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచే దిశగా ఈరోజు మేము పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాం. రెండు దేశాల మధ్య ఆర్థికపరమైన లావాదేవీలను సులభతరం చేసేందుకు భారత్-కొరియా ఫైనాన్షియల్ ఫోరమ్‌ను ప్రారంభించాం. వ్యాపార సహకారాన్ని బలోపేతం చేసేందుకు ఒక పారిశ్రామిక సహకార కమిటీని ఏర్పాటు చేశాం. కీలకమైన సాంకేతికత, సరఫరా గొలుసుల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఆర్థిక భద్రతా చర్చలకు శ్రీకారం చుడుతున్నాం. కొరియన్ కంపెనీలు, ముఖ్యంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు భారత్‌లో ప్రవేశించడాన్ని సులభతరం చేయడానికి కొరియన్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేస్తాం. వచ్చే ఏడాది కాలంలో భారత్-కొరియా వాణిజ్య ఒప్పందాన్ని అప్‌గ్రేడ్ చేస్తాం." ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రస్తుతం అమల్లో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని పునరుద్ధరించే అంశంపై భారత్-కొరియా చర్చలు జరిపినట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ తెలిపారు. కొరియా వాణిజ్య మంత్రి యో హాన్-కూతో జరిగిన సమావేశంలో ఈ ఒప్పందంపై చర్చించినట్లు వివరించారు. "భారత్-కొరియా జజ్జూరా (సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం) ఉన్నతీకరణ చర్చలను తిరిగి ప్రారంభం, పునరుద్ధరించే మార్గాలపై మాట్లాడం. అలాగే పారిశ్రామిక సహకారం, హరిత ఇంధనం, డిజిటల్ వాణిజ్య రంగాల్లో మరింత లోతైన సహకారానికి గల అవకాశాలపై చర్చించాం" అని గోయల్ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. 2010 జనవరిలో అమల్లోకి వచ్చిన జజ్జూరా ఒప్పందంపై ఇరు దేశాలు దృష్టి సారించాయి. ఇప్పటివరకు దీనికి సంబంధించి 10కి పైగా సమీక్షా సమావేశాలు జరిగాయి. ఉక్కు, బియ్యం, రొయ్యల వంటి కొన్ని ఉత్పత్తుల ఎగుమతులను పెంచే ఉద్దేశంతో దక్షిణ కొరియా మార్కెట్‌లో ఈ ఉత్పత్తుల విస్తరణకు అవకాశం ఇవ్వాలని భారత్ గతంలో కోరింది. కొరియా సంస్థలు భారతీయ ఉక్కును కొనుగోలు చేయకపోవడం వంటి సమస్యలను కూడా భారత్ ప్రస్తావించింది.

**దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఘనస్వాగతం**

అంతకుముందు మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఘనస్వాగతం లభించింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలు లీ జే మ్యుంగ్, ఆయన భార్య కిమ్ హీ క్యుంగ్‌లకు సాదర స్వాగతం పలికారు. అనంతరం లీ సైనిక గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత రాజ్‌ఘాట్‌కు వెళ్లిన జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. గాంధీజీ విగ్రహానికి పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అక్కడ ఉన్న సందర్శకుల పుస్తకంలో లీ తన సందేశాన్ని రాసి సంతకం చేశారు. ఎనిమిదేళ్ల తర్వాత దక్షిణ కొరియా దేశాధినేత భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ విషయంలో అడుగు ముందుకు పడుతోంది

**2023 అక్టోబర్‌లోనే కూలిపోయింది :** అనంతరం మీడియా సమావేశంలో గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రాజెక్టును యథాతథంగా కొనసాగిస్తే లాభం ఉండదని కేసీఆర్ భావించారన్న సీఎం కేసీఆర్ వచ్చి పేరు మార్చి, అంచనాలు మార్చి అవినీతికి తెరతీశారని సీఎం విమర్శించారు. రూ.34 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.50 లక్షల కోట్లకు పెంచారని అన్నారు. తనకు రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయని భావించారని, ఆనాడు గవర్నర్ నరసింహన్‌ను మభ్యపెట్టి అబద్ధాలు చెప్పించారని తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీలో లోపాలు ఉన్నాయని 2020లోనే ఇంజినీర్లు చెప్పారని గుర్తు చేశారు. ఇంజినీర్ల లేఖలను సీఎం, ఎల్ అండ్ టీ సంస్థ పట్టించుకోలేదని ఆరోపించారు. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలి పోయిందని ఆరోపించారు. అన్ని దాచిపెట్టి ఎన్నికల్లో లబ్ధిపొందాలని ప్రయత్నించారని, కాని ప్రకృతి మరొకటి తలచి అది పూర్తిగా కుంగిపోవడంతో ప్రపంచానికి అసలు విషయం తెలిసిందన్నారు.

**సీబీఐ విచారణకు అప్పగించాం :** కాళేశ్వరంపై సీబీఐ విచారణ విషయంలో అడుగు ముందుకు పడుతోందన్న సీఎం సీబీఐ విచారణలో కదలిక వచ్చిందని తెలిసి హడావుడిగా దిల్లీకి వెళ్లారని తెలిపారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణను అడ్డుకునేందుకే దిల్లీకి వెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారని, కేంద్రం కాళ్లు పట్టుకునేందుకు హరీశ్‌రావు దిల్లీకి వెళ్లారని విమర్శించారు. మూడు బ్యారేజీల్లో నీళ్లు నింపటం ప్రమాదకరమని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని అన్నారు. ఘోర తప్పిదాలు జరిగాయని జస్టిస్ పీసీ ఘోష్ జ్యుడీషియల్ కమిషన్ కూడా చెప్పిందని, నివేదికపై అసెంబ్లీలో సుదీర్ఘమైన చర్చ చేసి కేసును సీబీఐ విచారణకు అప్పగించామని గుర్తు చేశారు.

**ఎందుకు విచారణ చేపట్టలేదు :** సీబీఐ విచారణకు అప్పగించి 9 నెలలు అవుతున్నా కేంద్రం నుంచి స్పందన లేదని, కేంద్రం ప్రభుత్వం కాళేశ్వరంపై ఇప్పటికీ సీబీఐ విచారణకు ఆదేశించలేదని, 2019 నుంచి ఈ ప్రాజెక్టు ద్వారా 162 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశామని తెలిపారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టును వృథాగా పోనీయలేమని, మరమ్మతులు పూర్తి చేసి ప్రాజెక్టును ఉపయోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల వల్లే మనకు నీరు అందుతోందని తెలిపారు. సీబీఐకి అప్ప గిస్తే 48 గంటల్లోనే చర్యలు తీసుకుంటామని కిషన్‌రెడ్డి అన్నారని, 9 నెలలు అవుతున్నా సీబీఐ ఎందుకు విచారణ చేపట్టలేదని ప్రశ్నించారు. న్యాయనిపుణులతో చర్చించేందుకు హరీశ్‌రావు దిల్లీకి వెళ్లారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని, కోర్టులో తీర్పు రిజర్వ్ అయ్యాక లాయర్లతో చర్చించటానికి ఏముంటుంది? అని ప్రశ్నించారు.

**మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీపై పూర్తి అవగాహన :** అంతకుముందు మేడిగడ్డ బ్యారేజ్ పియర్స్ వద్ద శాంపిళ్ల సేకరణను రేవంత్ రెడ్డి పరిశీలించారు. కుంగిన ఏడో బ్లాక్ వద్ద డ్రిల్లింగ్ పనులు సీఎం, మంత్రులు పరిశీలించారు. బ్యారేజీ వద్ద చేస్తున్న పరీక్షల వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. సీఎంతో పాటు ఎన్‌డీఎస్‌ఏ ఛైర్మన్ అనిల్‌జైన్ మేడిగడ్డ బ్యారేజీ పరిశీలించారు. జియో టెక్నికల్, జియో ఫిజికల్, జీపీఆర్ శాంపిళ్లు ఎలా తీస్తున్నారో రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వం మొత్తం 520 శాంపిళ్లు సేకరించి సీడబ్ల్యూఆర్పీఎస్‌కు పంపనుంది. ల్యాబ్‌లో పరీక్షల తర్వాత మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీపై పూర్తి అవగాహన వస్తుంది. డ్రోన్ బేస్డ్ జీపీఆర్ టెస్ట్‌కు సంబంధించి అధికారులు సీఎంకు వివరించారు. ప్యార్లర్ క్రాస్ హోల్ సెస్మిక్ టెస్ట్ వివరాలను కూడా సీఎంకు వివరించారు.

**ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ :** అంతకు ముందు కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఇవాళ కాళేశ్వరం పర్యటనకు వచ్చిన సీఎం మంత్రులతో కలిసి శ్రీకాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.198 కోట్లతో జరిగే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమి పూజ చేశారు. కాళేశ్వరం చేరుకున్న సీఎంకు మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ స్వాగతం పలికారు.

# నేతాజీపై పదేపదే పిటిషన్లా?: సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు సంబంధించిన చారిత్రక అంశాలపై పదేపదే ప్రజాప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలు కావడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. భారత స్వాతంత్ర్యం నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఏ) వల్లే సాధ్యమైందని ప్రకటించాలని, ఆయనకు 'జాతీయ పుత్రుడు' హోదా ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సోమవారం కొట్టివేసింది.

సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. పిటిషనర్ పినాక్‌పాణి మొహంతి గతంలోనూ ఇదే తరహా పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "కేవలం పాప్యులారిటీ కోసమే పిటిషనర్ ఇలాంటి పనులు చేస్తున్నట్లు కనిపిస్తోంది. చారిత్రక వాస్తవాలను న్యాయస్థానాలు నిర్ధారించలేవు" అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. పిల్ అధికార పరిధిని దుర్వినియోగం చేయవద్దని పిటిషనర్‌ను హెచ్చరించింది.

నేతాజీ పుట్టినరోజు జనవరి 23, ఐఎన్ఏ వ్యవస్థాపక దినోత్సవం అక్టోబర్ 21 తేదీలను జాతీయ సెలవులుగా ప్రకటించాలని, కటక్‌లోని ఆయన జన్మస్థలాన్ని జాతీయ మ్యూజియంగా గుర్తించాలని పిటిషన్‌లో కోరారు. భవిష్యత్తులో పినాక్‌పాణి మొహంతి ఇదే అంశంపై ప్రజా ప్రయోజనాల పేరుతో ఎలాంటి వ్యాజ్యం దాఖలు చేసినా స్వీకరించవద్దని సుప్రీంకోర్టు తన రిజిస్ట్రీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అంతకుముందు, నేతాజీ భౌతిక అవశేషాలను జపాన్ నుంచి భారత్‌కు తీసుకురావాలని కోరుతూ మార్చి 12న దాఖలైన మరో పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించడం తెలిసిందే. "ఈ అంశంపై ఇంకెన్నిసార్లు కోర్టుకు వస్తారు?" అని అప్పుడు ప్రశ్నించిన ధర్మాసనం, నేతాజీ ఏకైక చట్టబద్ధమైన వారసురాలిగా ఉన్న ఆయన కుమార్తె అనితా బోస్ నేరుగా కోర్టును ఆశ్రయించాలని సూచించింది. ఆమె తెరవెనుక నుంచి పోరాడలేరని కూడా వ్యాఖ్యానించింది.

# డీఎంకే పాలనలో ప్రజల మధ్య విద్వేషాలు రగిల్చారు: కోయంబత్తూరులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం

మహిళా రిజర్వేషన్ బిల్లు, డిలిమిటేషన్ బిల్లును అడ్డుకుని డీఎంకే సహా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు చారిత్రక తప్పిదం చేశాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. వారి తప్పుడు నిర్ణయం వల్ల మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీఏ అభ్యర్థుల తరపున అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, స్థానిక వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎంకే, దాని మిత్రపక్షాల వైఖరిని తీవ్రంగా తప్పుపట్టారు.

**మహిళలు, దక్షిణాదికి తీరని ద్రోహం**

ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చట్టం తీసుకువస్తే.. డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ వంటి పార్టీలు దానిని వ్యతిరేకించాయని చంద్రబాబు మండిపడ్డారు. అదేవిధంగా, కేంద్రం ప్రతిపాదించిన డిలిమిటేషన్ బిల్లుతో దక్షిణ భారతదేశానికి సీట్లు పెరగవని అపోహ సృష్టించారని, వాస్తవానికి ఈ బిల్లుతో కనీసం 50 శాతం మేర సీట్లు పెరిగి దక్షిణాదికి మేలు జరిగేదని వివరించారు.

"గడచిన 30 ఏళ్లుగా మహిళలు తమకు 33 శాతం రిజర్వేషన్ వస్తుందని ఎదురు చూస్తున్నారు. గతంలో దేవెగౌడ ప్రధానిగా ఉన్నప్పుడు ఈ బిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ అడ్డుకుంది. ఇప్పుడు మోదీ ప్రభుత్వం తెస్తే ఇండి కూటమి పార్టీలు అడ్డుకున్నాయి. మహిళలకు అదనంగా సీట్లు పెంచే ప్రయత్నాన్ని వ్యతిరేకించడం ద్వారా మహిళా సాధికారతను నిలిపేశారు. దీనిపై ఆ పార్టీలు మహిళలకు సమాధానం చెప్పాలి" అని చంద్రబాబు డిమాండ్ చేశారు.

**డీఎంకే పాలనలో తమిళనాడు విధ్వంసం**

గతంలో తమిళనాడు బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉండేదని, కానీ డీఎంకే పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని చంద్రబాబు విమర్శించారు. "గడచిన ఐదేళ్లుగా చెన్నై అభివృద్ధి ఆగిపోయింది. తమిళనాడుకు అప్పులు పెరిగాయి, యువత డ్రగ్స్ బారిన పడుతున్నారు, నేరాల రేటు పెరిగిపోయింది. డీఎంకే పాలనలో తమిళ ప్రజల మధ్య విబేధాలు, విద్వేషాలను రగిల్చారు. కేంద్రం లక్షల కోట్ల రూపాయలు అందిస్తున్నా, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో డీఎంకే విఫలమైంది" అని ఆరోపించారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని ఆయన పేర్కొన్నారు.

**డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి**

ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే అభివృద్ధి పరుగులు పెడుతోందని చంద్రబాబు ఉదహరించారు. "మేం ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు రాష్ట్రాన్ని ఓ పార్టీ విధ్వంసం చేసింది. 2024లో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వచ్చాక, కేవలం 22 నెలల్లోనే అభివృద్ధిని పట్టాలెక్కించాం. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్, క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ వంటివి కేంద్ర ప్రభుత్వ చేయూతతోనే సాధించగలుగుతున్నాం. సంస్కరణలతో ముందుకు వెళ్తేనే భవిష్యత్తు ఉంటుంది" అని స్పష్టం చేశారు.

**తెలుగు గంగ నుంచి గోదావరి-కావేరి దాకా**

తమిళనాడుతో తెలుగు వారికి ఉన్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలోనే తెలుగు గంగ ద్వారా చెన్నైకి నీరిచ్చామని, ఇప్పుడు నదుల అనుసంధానం ద్వారా గోదావరి నీళ్లను తమిళనాడుకు ఇవ్వవచ్చని భరోసా ఇచ్చారు. "గంగ-కావేరి నదుల అనుసంధానం జరగాలి. ప్రధాని మోదీ ఆ దిశగా కృషి చేస్తున్నారు. గోదావరి-కావేరి నదులు అనుసంధానమైతే తమిళనాడు నీటి కష్టాలు తీరుతాయి. దేశానికి నీటి భద్రత వస్తే అదే శ్రీరామరక్ష" అని అన్నారు. ఎన్టీఆర్-ఎంజీఆర్ మధ్య ఉన్న స్నేహాన్ని, తన వివాహం చెన్నైలోనే జరగడాన్ని కూడా చంద్రబాబు ప్రస్తావించారు.

**ద్రవిడ సంస్కృతి.. తమిళ సోదరుల స్ఫూర్తి**

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలది ద్రవిడ సంస్కృతేనని చంద్రబాబు అన్నారు. అత్యంత ప్రాచీన భాష అయిన తమిళాన్ని, తమ తల్లి భాషను తమిళులు ప్రేమించినంతగా ఎవరూ ప్రేమించలేరని కొనియాడారు. "క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే మనస్తత్వమే తమిళ సోదరుల విజయ రహస్యం. సుబ్రమణ్య భారతి, కణ్ణగి, తిరువళ్లవర్ లాంటి ఎందరో మహానుభావులు ఈ గడ్డ నుంచే వచ్చారు. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటానికే కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం" అని తెలిపారు. జయలలిత స్థాపించిన ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడు బీజేపీ చీఫ్ నయనార్ నాగేంద్రన్, కోయంబత్తూరు నార్త్ అభ్యర్థి వానతి శ్రీనివాసన్, సౌత్ అభ్యర్థి అమ్మన్ కే. అర్జున్ సహా పలువురు ఎన్డీఏ అభ్యర్థులు పాల్గొన్నారు.

# హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉంది: తుమ్మల నాగేశ్వరరావు

బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిప్పులు చెరిగారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు వ్యవస్థలను దోచుకుని రాష్ట్రాన్ని రావణకాష్ఠంగా మార్చారని ఆరోపించారు. హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉందని, అందుకే ఏం చేయాలో దిక్కుతోచక పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

"హరీశ్ రావు ప్రస్తుతం మానసిక వేదనతో బాధపడుతున్నారు. గతంలో ఆయనకు జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాల వల్లే ఆయన స్థితి ఇలా తయారైంది" అంటూ తుమ్మల వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడం హరీశ్ రావుకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. సీతారామ సాగర్ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే హక్కు లేదని తుమ్మల అన్నారు. ఈ ప్రాజెక్టు తన రాజకీయ ఆకాంక్ష అని, దీనిని పూర్తి చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు.

గత ప్రభుత్వం కేంద్ర అనుమతులు లేకుండా రూ. 8 వేల కోట్లు ఖర్చు చేసిందని, కేవలం కమీషన్ల కోసమే లోపభూయిష్టమైన డిజైన్లతో పనులు చేపట్టారని ఆరోపించారు. హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా పూర్తి చేయలేని స్థితిలో బీఆర్ఎస్ పాలన సాగిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వంద కోట్లు వెచ్చించి గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తరలించామని, సత్తుపల్లి టన్నెల్ కోసం మరో రూ. 1,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వివరించారు. ప్రజలు బుద్ధి చెప్పి అధికారం నుంచి దూరం చేసినా బీఆర్ఎస్ నేతలకు ఇంకా అహంకారం తగ్గలేదని తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అమెరికాను నమ్మలేం.. రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు: ఇరాన్

అమెరికాతో జరగాల్సిన తదుపరి దశ చర్చల్లో పాల్గొనడంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ సోమవారం స్పష్టం చేసింది. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత చర్యలు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలోనే ఈ వైఖరి తీసుకున్నట్లు తెలిపింది. టెహ్రాన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘేయి ఈ విషయాలు వెల్లడించారు. "తదుపరి చర్చల గురించి మేము ఇంకా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు" అని ఆయన స్పష్టంగా చెప్పారు.

దౌత్య మార్గాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే అమెరికా ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం నుంచే అమెరికా నుంచి తమకు వ్యతిరేకత, ఫిర్యాదులు ఎదురయ్యాయని బాఘేయి పేర్కొన్నారు. తాజాగా ఆదివారం రాత్రి హర్మూజ్ జలసంధిలో ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేసిందని, ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, దురాక్రమణ చర్య అని ఆరోపించారు.

అయితే, అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నించిన ఇరాన్ కార్గో షిప్‌ను అడ్డగించి, స్వాధీనం చేసుకున్నామని ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా చర్యల్లోని ఈ అస్థిరత, చర్చల ప్రక్రియపై తమకున్న అపనమ్మకాన్ని మరింత పెంచుతోందని బాఘేయి అన్నారు. గతంలో అమెరికా రెండుసార్లు దౌత్యానికి ద్రోహం చేసిందని, తమ సార్వభౌమత్వంపై దాడి చేసిందని గుర్తుచేశారు.

ఈ అనుభవాలను విస్మరించలేమని, జాతీయ ప్రయోజనాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే భవిష్యత్ మార్గంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కాగా, రేపు (ఏప్రిల్ 21) పాకిస్థాన్ రాజజధాని ఇస్లామాబాద్ లో చర్చలు ఉంటాయని ట్రంప్ చెబుతున్న నేపథ్యంలో, ఇరాన్ తాజా ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# లోయలో పడ్డ బస్సు

జమ్ముకశ్మీర్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఉధమ్ జిల్లాలో సోమవారం ఉదయం ప్రయాణికుల బస్సు లోయలోపడి 15 మంది మృతి చెందారు. అనేక మంది గాయపడ్డారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలపై కేంద్రమంత్రి ఆరా తీశారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, రామ్‌నగర్ గ్రామం నుంచి ఉధమ్‌పూర్‌కు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైంది. ఉదయం 10 గంటల సమయంలో కాగోర్ట్ గ్రామం సమీపంలో ఉన్న ఒక ప్రమాదకరమైన మలుపు వద్ద కొండపై నుంచి బస్సు లోయలో పడింది.

సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది మృతి చెందినట్టు గుర్తించినట్లు ఉధమ్‌పూర్ డీఐజీ శివకుమార్ శర్మ తెలిపారు. మరో 20 మందికిపైగా గాయపడ్డారని, ప్రస్తుతం వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. అయితే స్థానికులు మాత్రం డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే బస్సు లోయలో పడిందని స్థానికులు అంటున్నారు. బస్సు అతివేగంతో వెళ్లడమే ఈ ప్రమాదానికి కారణమని చెబుతున్నారు.

**రాష్ట్రపతి, మోదీ దిగ్భ్రాంతి..** ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు మరణించిన విషయం తెలుసుకుని తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతు కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన జీవన్ రెడ్డి... కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్

కానీ అసలు గతంలో ఇచ్చిన వాటిని కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ఈరోజు జగిత్యాలకు వస్తున్నారని తెలిసి, నిన్నటి వరకు నిద్రపోయిన రేవంత్ రెడ్డి ఈరోజు మేడిగడ్డకు వచ్చారని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ నిర్మాణ దశలో కుంగిపోతే 8 మంది కార్మికుల శవాలను కూడా వెలికి తీయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

మేడిగడ్డలో రెండు పిల్లర్లు కూలినందుకు ఎంతో రాద్ధాంతం చేశారని, మరి దానిని ఎందుకు బాగు చేయలేదని ప్రశ్నించారు. "నేను ఏదో ఆశించి ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరలేదు" అని స్పష్టం చేశారు. ఈ రాష్ట్రానికి పట్టిన శని, పీడ విరగడ కావాలని, నాయకత్వ మార్పు కావాలని తాను పార్టీ మారానని చెప్పారు. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో అన్నీ చూశానని అన్నారు.

# ఈ ఎదవలు కేసీఆర్ చావాలంటే ఛస్తాడా..

సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు తనపై చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పొద్దున లేస్తే కేసీఆర్ చావాలని అంటున్నారని.. నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావ.. ఏం అనుకుంటున్నావో అని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు తనపై చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పొద్దున లేస్తే కేసీఆర్ చావాలని అంటున్నారని...నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావ.. ఏం అనుకుంటున్నావో అని మండిపడ్డారు. జగిత్యాలలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. ఈ ఎదవలు చావాలంటే కేసీఆర్ ఛస్తాడా అని ప్రశ్నించారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో చేశామని తెలిపారు. చెరువులను బందోబస్తు చేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని మిషన్ కాకతీయ చేపట్టామని పేర్కొన్నారు. రైతులు కూడా ఒక ఉద్యమంలా ఇందులో పాల్గొన్నారు. అక్కడి నుంచి మొదలుపెడితే పదేళ్లలో ఎన్నో చేశామని తెలిపారు. వట్టి మాటలు, గఫ్ఫాలు కొట్టుడు కాకుండా ఎన్నో చేశామని తెలిపారు. ఈ ఐదేళ్లలో మిషన్ భగీరథ కంప్లీట్ చేసి, ప్రతి ఇంటికి నల్లా పెట్టి మంచి నీళ్లు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో నిలబడం, ఓట్లు అడగమని శాసనసభలో నిలబడి చెప్పిన ముఖ్యమంత్రి ఉన్నారా అని అడిగారు. నేను చెప్పి.. ఐదేళ్లలో మిషన్ భగీరథ నీళ్లు తెచ్చి మారుమూల పల్లెల్లకు కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు.

ఐదేళ్లు మిషన్ భగీరథ నీళ్లు పుష్కలంగా వచ్చాయని తెలిపారు. మరి ఇప్పుడు ఏం రోగం పుట్టిందని ప్రశ్నించారు. నీళ్లు రావాలంటే.. లాగులు పలిగేదాకా సంపాలని సూచించారు. మంచి మాటకు కాకపోతే అంతే చేయాలన్నారు.తెలంగాణ సమాచారం

పొద్దున లేస్తే కేసీఆర్ సావాలని అంటాడని తెలిపారు. ' నువ్వు వెయ్యి జన్మలెత్తినా నేను చావ.. నా కొడకా ఏం అనుకుంటున్నావో' అని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఒక కథ చెప్పారు. 'ఇళ్లలో ఉట్టి మీద ఎండిపోయిన చేపలు, రొయ్యలు దాచిపెడతారు. ఆ ఉట్టి పిల్లికి అందదు. అందుకే పిల్లి శాపం పెడతది. తాడు తెగాలి. ఉట్టి పడాలి అని శాపం పెడతది. పిల్లి శాపానికి ఉట్టి పడతదా.. ప్రజల దీవెన, ప్రజల ఆశీర్వాదం ఉండగా.. ఈ ఎదవలు కేసీఆర్ చావాలంటే కేసీఆర్ చస్తాడా ' అని ప్రశ్నించారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు 75 ఏండ్లు వచ్చాయని తెలిపారని కేసీఆర్ అన్నారు. తనకు కూడా 72 ఏళ్లు వచ్చాయి. అని తెలిపారు. ఇక్కడ దరిద్రం పోయేదాకా, టాప్ టు బాటమ్ అన్ని వర్గాల వారు.. ఇది మా తెలంగాణ, మేం గర్వంగా బతుకుతాం.. మేం సంతోషంగా బతుకుతామని అన్ని వర్గాల ప్రజలు తలెత్తుకుని చెప్పేదాకా మనం సేవ చేయాల్సిందేనని అన్నారు. చివరి శ్వాస దాకా తెలంగాణకు సేవ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. 75 ఏళ్లు వచ్చాయంటే నడవదని జీవన్ రెడ్డిని ఉద్దేశించి కేసీఆర్ అన్నారు. మీకు ఇప్పుడు 50 ఏళ్లే.. ఇప్పుడు మీ వయసు 25 ఏళ్లు తగ్గిపోయిందని అన్నారు. యువకునిలా, అంతటి ఉత్సాహంతో ముందుకు దూసుకుపోదామని సూచించారు.

# మహా కుంభ ప్రోక్షణ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసిన మాధవరం రోజా దేవి రంగారావు

**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 20** కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం కూకట్పల్లి నందు 27 అడుగుల గరుత్మంతుడు, ఆంజనేయస్వామి, స్వామి వార్ల రాతి విగ్రహాల ఏర్పాటు కార్యక్రమంలో జరగబోయే ఉత్సవాలలో భాగంగా 22వ బుధవారం రోజున సాయంత్రం 5:00 గంటలకు శ్రీ గరుత్మంతుడు, హనుమద్ మూర్తుల శోభాయాత్ర కార్యక్రమం, 29వ రోజున ఆంజనేయ స్వామికి, గరుత్మంతుడు స్వామికి ప్రజలందరిచే పాలాభిషేకం, 1వ రోజున శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి కరకమలములచే ఆంజనేయస్వామికి, గరుత్మంతుడు స్వామికి విరాట్ మూర్తులకు మహా కుంభ ప్రోక్షణ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను వివేకానంద నగర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం బాగ్అమీర్, శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం సుమిత్రానగర్, శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం రామకృష్ణ వీధి వివేకానందనగర్ కాలనీ, శ్రీ మహంకాళి నల్ల పోచమ్మ దేవాలయం ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ లలో స్థానిక దేవాలయాల కమిటీ మెంబర్స్ కి స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ల కమిటీ మెంబర్స్ కి భక్తులకి ఆహ్వాన పత్రికని అందజేసి కార్యక్రమాలన్నింటికీ వచ్చి సీతారామచంద్ర స్వామి, ఆంజనేయ స్వామి, గరుత్మంతుడు స్వామి



వార్ల ఆశీస్సులు పొందవలసిందిగా మనవి చేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం మాజీ చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, స్థానిక దేవాలయాల కమిటీ మెంబర్స్, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ల కమిటీ మెంబర్స్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ & సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.







**వలిగొండ.తేహెల్క న్యూస్:** వలిగొండ మండలంలో నిర్వహిం చిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ మరియు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో శాసనస భ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 56 మంది లబ్ధిదారులకు రూ. 19,69,500/-విలువ గల ముఖ్య మంత్రి సహాయనిధి జవీ=ఖీ చెక్కు లను ఎమ్మెల్యే అందజేశారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు రూ. 76,08,816/- విలువ గల కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కులను కూడా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమా న్ని ప్రధానంగా తీసుకొని అమలు చేస్తున్న పథకాలు పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్నా యని తెలిపారు. ముఖ్యంగా పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక భారాన్ని త గ్గించేందుకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉప యోగపడుతున్నాయని, అలాగే అత్యవసర పరిస్థితుల్లో సిఎంఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ప్రజలకు ఉపశమనం కలిగిస్తోందని పేర్కొన్నారు.
అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరే లా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,గ్రామ సర్పంచులు, సీనియర్ నాయకులు,పార్టీ కార్య కర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అక్షయ తృతీయ సందర్బంగా శ్రీరాఘవేంద్ర స్వామి మూల బృందావనంకు గంధలేపనం



**మంత్రాలయం తెహెల్కా న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీరాఘవేంద్ర స్వామి మఠంలో అక్షయ తృతీ య



పురస్కరించుకుని శ్రీరాఘవేంద్రస్వామి మూల బృందావనానికి గంధ లేపనం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీమఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు.అక్షయ తృతీయ సంధర్భంగాశ్రీరాఘవేంద్రస్వామి మూల బృందావనానికి వేకువజామున నుండిపంచామృతాభిషేకం, గంధ లేపనము చేసి శ్రీమఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థ స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అక్షయ తృతీయ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో మరెక్కడ లేని విధంగా సింహాచలం అప్పన్న మరియు శ్రీరాఘవేంద్రస్వామి బృందావనానికి మాత్రమే గంధ లేపనం నిర్వసిస్తారు.
ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఎండ తీవ్రత తగ్గాలని బృందావనానికి గంధ లేపనం చేస్తే చల్ల బడుతుందని, భక్తులను చల్లగా చూస్తాడని భక్తుల నమ్మకం.అక్షయ తృతీయ సందర్భంగా ఆంధ్ర, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలి వచ్చి శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించు కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శ్రీమఠం వారు ఏర్పాట్లను చేశారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీ కారం చుట్టిన ప్రభుత్వవిప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.

**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**
యాదగిరిగుట్ట పట్టణ మరియు మండల పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పలుఅభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి ప్రజ లతోకలసి పాల్గొన్నారు. ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.పట్టణంలోని బస్ స్టాండ్ మరియు పాతగుట్ట రోడ్డు లోవేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సౌకర్యం క ల్పించేందుకు చలివేంద్రాన్ని ప్రారం భించారు.
పట్టణంలోని 2,3 వార్డుల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. యాదగిరిగుట్ట మండలం గౌరా యపల్లి గ్రామంలో సీసీ రోడ్డుపను లను ప్రారంభించారు.రైతులకు మద్దతు ధర కల్పించే లక్ష్యంతో ఐకేపీఆధ్వర్యంలో ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ప్రారంభించారు. యాదగిరిగుట్టలో ప్రజలకు నాణ్య



మైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడం కోసం100 పడకల ఆ సుపత్రి భూమి పూజనిర్వ హించారు.పట్టణంలో ఏ ర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని తుం గతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తో కలిసిఆవిష్కరించారు.
పట్టణంలో నిర్మించిన రెండు ఇంది రమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదా రులకు పట్టు బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివా సం కల్పించడం ప్రభుత్వ ధ్యేయ మని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లా డుతూ...
యాదగిరిగుట్ట ప్రాంతాన్ని సమ గ్రంగా అభివృద్ధి చే సేందుకు ప్రభు త్వం కృషి చేస్తోందని,మౌలికసదుపాయాలు,ఆరోగ్యం,వ్యవసాయం గృహ నిర్మాణం వంటి అన్ని రంగా ల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొన సాగు తున్నాయని తెలిపారు. ప్రజల అవసరాల మేరకు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

## నారా చంద్రబాబునాయుడు జన్మ దిన సందర్భంగా ఏరియా హాస్పిటల్ రోగులకు పళ్ల పంపిణీ.



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మ దిన వేడుకల సందర్భంగా భువన గిరి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహిం చడంజరిగింది. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏరి యా హాస్పిటల్ రోగులకు పళ్ళ పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో భువనగిరి మం డల పార్టీ అధ్యక్షులు రేపు బీరప్ప మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ మం డల ప్రధాన కార్యదర్శి సిద్దవోల్లి ధనంజయ గౌడ్ శ్రీరామ్ వెంకటేష్, చిన్నపత్తిని విక్రమ్ పాల్గొన్నారు.

# వలిగొండ మండల కేంద్రంలో మా ర్కెట్ కమిటీ చైర్మన్ కార్యాలయం కవరింగ్ షెడ్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** వలిగొండ మండల కేంద్రంలో వ్యవ సాయ మార్కెట్ లో నూతనంగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కార్యాలయం కవ రింగ్ షెడ్డులను శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు మెరుగై న సౌకర్యాలు అందించడమే ల క్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉంద ని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ మార్కెట్అభివృద్ధితో రైతులుతమపంట లనుసులభం గావిక్ర యించుకునేఅవకాశం క లుగు తుందనిపేర్కొన్నారు.
అనంతరంPACS,FPO వారి ఆ ధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లే కుండా తమ ధాన్యాన్ని అమ్ముకు నేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదే శించారు.రైతులకు మద్దతు ధర సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం,వ్యవసాయశాఖ అధి కారులు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**(జనగామ ఏప్రిల్ 20 తెహెల్కా న్యూస్ జనగామ ప్రతినిధి)** జనగామ డిపోలో 470 మంది కార్మికులు 180 మంది డ్రైవర్లు 230 మంది కండక్టర్లు 70 మంది మెకానికులు మరియు శ్రామికులు కలిసి ఈరోజు జరిగిన సమ్మె వాల్పోస్టర్ మరియు పాంప్లెట్స్ ఆవిష్కరణ అందరి సమక్షంలో జరిగినది అని ఏ శ్రీనివాస్ మాట్లాడుతూ. మా పోరాటం మా యొక్క రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు యూనియన్లకు అతీతంగా సమ్మెకు సిద్ధంగా ఉన్నాము మేము గవర్నమెంట్ ను కొత్త కోరికలు కోరడం లేదు వాళ్ళు మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆర్టీసీ అపాయింట్మెంట్ డే ప్రకటించడం రెండు వేస్కేళ్ళు 2021 2025 సంబంధించిన పేస్కేళ్ళు ఇవ్వడం ఎలక్ట్రిక్ బస్సులు వెనక్కి పంపి గవర్నమెంట్ బస్సులను తీసుకొని ఆర్టీసీ ద్వారా నడిపించడం గురించి మా యొక్క యూనియన్లను పునరుద్ధరించి ఎలక్షన్లు పెట్టడం గురించి మాకు ఉద్యోగ భద్రత గురించి ఏ క్షణమైనా రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు సమ్మెకు సిద్ధంగా ఉన్నాము యూనియన్లకు అతీతంగా ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో ఏ శ్రీనివాస్ ఎల్ లక్ష్మీపతి వి శ్రీరామ్ రెడ్డి జై శ్రీనివాస్ ఏం బాలరాజ్ జి ప్రవీణ్ కుమార్ జి రాజలింగం జి రాజు జిబి రెడ్డి ఆకుల శ్రీనివాస్ గౌస్ పాషా రామకృష్ణ తదిత రులు పాల్గొన్నారు

## ప్రభుత్వం మారినా సహాయనిధి తగ్గలేదు: కేఎల్ఆర్.



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 20 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** మహేశ్వరం నియోజకవర్గంలో పేదలకు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా దాదాపు 40 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు.మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకే చెక్కులు అందజేయడం ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనమని పేర్కొన్నారు.పేదలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు కార్పొరేట్ వైద్య సేవలను అందిస్తోందని తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ముఖ్యమంత్రి సహాయనిధికి నిధులు ఎటువంటి తగ్గింపు లేకుండా కొనసాగుతున్నాయని కేఎల్ఆర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పారిశుద్ధ్యం,నాణ్యమై న భోజనంపై ప్రత్యేక దృష్టి సారిం చాలి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు.







**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో భువనగిరి కేంద్రంలో కేజీబీవి బాలికల పాఠశాలను సందర్శించారు. మొదటి రోజున సంక్షేమ పాఠశాల లు,వసతి గృహాల వంట గదులు, పరిసరాలు,పరిశుభ్రత,పారిశుద్ధ్య నిర్వహణ,ఆహార నాణ్యత ను పరిశీలించారు.పాఠశాలలలో విద్యార్థులకు అంది స్తున్న భోజనం శుభ్రంగా,రుచికరం గా ఉండేలా చూడాలన్నారు. వంటకు ఉపయోగిస్తున్న పదార్థా ల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని,సరుకులు నాణ్యతతో ఉం డాలని తెలిపారు.పాఠశాల పరిస రాల్లో పారిశుద్ధ్యం పరిస్థితిని పర్య వేక్షించి,ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించా లన్నారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అధికారులు,ఉపాధ్యాయులు స మన్వయంతో పనిచేసి విద్యా ప్ర మాణాలను పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు,సిబ్బంది,తదితరులు పాల్గొ న్నారు.

# ఎండ తీవ్రతపై అలర్ట్ - అధికారులకు కలెక్టర్ ఆదేశాలు రంగారెడ్డి జిల్లాలో హీట్‌వేవ్ నేపథ్యంలో సమీక్ష సమావేశం.





**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 20 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** వేసవి కాలంలో జిల్లాలో ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ మేరకు కీలక సూచనలు చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అత్యవసర పరిస్థితులు లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు.బయటకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని,ప్రజలు తరచూ నీరు,మజ్జిగ,పండ్ల రసాలు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా పిల్లలు,వృద్ధులు,గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.హీట్‌వేవ్ ప్రభావంతో అలసట,తలనొప్పి,వాంతులు, అధిక చెమటలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యశాలకు వెళ్లాలని సూచించారు.కూలీలు,కార్మికులు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లోనే పనులు నిర్వహించుకోవాలని తెలిపారు.బస్ స్టాండ్‌లు,రైల్వే స్టేషన్‌ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని,వరి కొనుగోలు కేంద్రాల్లో షెడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేయాలని,ప్రైవేట్ ఆసుపత్రుల్లో డాక్టర్లు,సిబ్బంది,మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.అదేవిధంగా వేసవిలో అగ్ని ప్రమాదాల ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, వీఆర్వో సంగీత,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జల్‌పల్లి సర్కిల్‌లో జనగణన శిక్షణ కేంద్రంపై ఆకస్మిక తనిఖీ

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 20 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**

రంగారెడ్డి జిల్లా జల్‌పల్లి సర్కిల్ పరిధిలోని ప్రిన్సెస్ ఈఎస్ఐఎన్ హై స్కూల్‌లో జరుగుతున్న జనగణన శిక్షణా కేంద్రాన్ని శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ మేడమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సూపర్వైజర్లు,ఎన్యూమరేటర్లు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు.మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించబడే జనాభా లెక్కలను నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.మొదటి విడతలో ఇంటింటి వివరాల సేకరణలో భాగంగా ప్రతి ఎన్యూమరేటర్ 200 నుండి 250 ఇళ్లకు సంబంధించిన సమాచారం,సుమారు 800 మంది జనాభా వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.సెన్సస్ 2027 శిక్షణా కార్యక్రమానికి కేటాయించబడిన ఉద్యోగులు



తప్పనిసరిగా హాజరు కావాలని, లేనిపక్షంలో సెన్సస్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట్ రామ్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వినయ్ కుమార్, ఫీల్డ్ ట్రైనర్లు ఆయేషా, జ్యోతి, స్వప్న, వినీత్, సుధాకర్, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రాలయం లో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**మంత్రాలయం తెహెల్కా న్యూస్ : –** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో టీడీపీ మండల అధ్యక్షుడు పన్నగ వెంకటేష్ స్వామి అధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పన్నగ హోటల్ లో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి ఒకరినొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, వట్టేప్ప నర్సింహులు,విజయ రామిరెడ్డి, వగరూరు అబ్దుల్, వట్టేప్ప సుంకప్ప, సున్నం గురురాజ, చిన్న భీమన్న, సున్నం రామకృష్ణ, రాఘు, ఏబు, తిక్కస్వామి, మొండి హనుమంతు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణ అంగన్వాడి స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే.



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**పట్టణ కుమ్మరివాడ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణ పక్వా డలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. పిల్లలు అంగన్వాడి చదువుకొని ప్రభుత్వ లేదా ప్రైవేటు పాఠశాల కు వెళుతున్న సందర్భంగా పిల్లల కు గ్రాడ్యుయేషన్ డే నిర్వహిం చారు. వాళ్లు అంగన్వాడిలో చదివినట్టు సర్టిఫికెట్ జారీ చేశారు. అంగన్వాడీకేంద్రంలో పిల్లలునేర్చు కున్న అంశాలు,అక్షరాలు,అంకెలు లెక్కింపు,రైమ్స్,పాటలు,కథలు, మంచి అలవాట్లు,తో పాటు మరె న్నో ఇక్కడ నేర్చుకొని విజయవం తంగా వేరే పాఠశాలకు వెళుతున్న పిల్లలందరికీ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 20వ వా ర్డ్ కౌన్సిలర్ పచ్చల జగన్మోహన్ అంగన్వాడీ టీచర్ లు సరస్వతి, మహేశ్వరి,కాంతమ్మ,స్వరూపరా ణి,లలిత,ఆయాలు బాలమణి, జయ,శైలజ,పిల్లలు,పిల్లలతల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## మన కుల దైవం అయిన శ్రీ రాముడి ని కించపరిచే విదంగా మాట్లాడిన వాడి పై పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్



**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 20** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కి వెళ్లి సినీ యాక్టర్ ప్రకాష్ రాజ్ 26న కేరళ రాష్ట్రం లో జరిగిన కేరళ లీటరేచర్ ఫెస్టివల్ (కె ఎల్ ఎఫ్)లో మన కుల దైవం అయిన శ్రీ రాముడి ని కించపరిచే విదంగా మాట్లాడి నందుకు వాడి పై పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు వి.సుదర్శన్ సాగర్, ప్రధాన కార్యదర్శి మోడల భీమయ్య సాగర్, కోశాధికారి మోడల వెంకటరమణ సాగర్, సగర సంఘ వైస్ చైర్మన్ ఎం. రాములు సాగర్, స్టీరింగ్ కమిటి సభ్యులు ఆస్కాని శ్రీనివాస్ సాగర్, (కన్మనూరు) ఆస్కాని శ్రీనివాస్ ( రాచాలా), డి. శ్రీరాములు సాగర్, ఎన్. రామకృష్ణ సాగర్, ఆర్. కె దయ సాగర్, సంఘ సభ్యులు కె శేఖర్ సాగర్, ఎస్. విష్ణు సాగర్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కెపి కిషోర్ సాగర్ కోశాధికారి సుమన్ సాగర్ పాల్గొనడం జరిగింది.

## పండుగ వాతావరణంలా జరుపుకున్న సీఎం చంద్రబాబు 76వ జన్మదినోత్సవ వేడుకలు... టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి



**కోసిగి తెహెల్కా న్యూస్:** కోసిగి మండల కేంద్రంలో దేశం మెచ్చిన నాయకుడు, ప్రజల మనిషి, తెలుగు ప్రజల శ్రేయోభిలాషి, నవ్యాంధ్ర రూపకర్త, అమరావతి సృష్టికర్త, సంక్షోభాలను అవకాశాలుగా మార్చుకునే ధీరుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంఘా నిర్వహించారు. ముందుగా మౌంటెన్ కార్మెల్ నుండి రేణుక ఎల్లమ్మ గుడి వరకు సుమారు 500 బైకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ కోసిగి రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోసిగిలోని అన్నా కాంటీన్‌ను సందర్శించి పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ అభయంజనేయ స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభం,శిఖర ప్రతిష్ట మహోత్సవం.



**ఎల్బీనగర్,ఏప్రిల్ 20,తేహెల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** లింగోజిగూడ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ నందు ఉన్న శ్రీ అభయంజనేయ స్వామి దేవాలయం నందు నూతన ధ్వజస్తంభం,శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వరప్రసాద్ రెడ్డి మరియు పలువురు భారస నాయకులు,దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

manepally
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,55,290 | 10gms |
| 22 kt | ₹ | 1,42,350 | 10gms |
| SILVER | ₹ | 2,80,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888




# వ్యాపారం

## ట్రైన్ కోచ్‌లపై ఐదు అంకెల నెంబర్లు ఎందుకుంటాయి..?

# నెంబర్ల వెనుక అసలు రహస్యం ఇదే..




మీరు ట్రైన్ల బోగీలను పరిశీలిస్తే.. ప్రతీ బోగీపై ఐదు నెంబర్లతో కూడిన ఒక నెంబర్ రాసి ఉంటుంది. అయితే దానికి అర్థం ఏంటి అనేది చాలామంది పట్టించుకోరు. కానీ దాని వెనుక చాలా అర్థం ఉంది. ట్రైన్ చరిత్రను మీరు దాని ద్వారా తెలుసుకోవచ్చు.రైళ్లకు సంబంధించిన కొన్ని విషయాలు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. ప్రత్యేక నెంబర్లు, అక్షరాలు అందరికీ ఆసక్తిని కలిగిస్తాయి. ట్రైన్ల బోగీలపై కనిపించే నెంబర్లు, సింబల్స్, బోర్డుల గురించి చాలామందికి తెలియని విషయాలు చాలానే ఉన్నాయి. కొంతమంది వీటిని పట్టించుకోరు. కానీ కొంతమందికి వీటి వెనుక అర్థం ఏంటనేది తెలుసుకునేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తూ ఉంటారు. మీరు ట్రైన్ల బోగీలను చూస్తే ప్రతీ కోచ్‌పై ఒక ప్రత్యేకమైన నెంబర్ ఉంటుంది. ఒక్కో బోగీపై ఒక్కో ఐదు అంకెల నెంబర్ ఉంటుంది. దీనికి అర్థం ఏంటి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

ఐదు అంకెలు ఎందుకు..?

రైలు బోగీలపై ఐదు నెంబర్లతో కూడిన ఒక ప్రత్యేకమైన నెంబర్ ఉంటుంది. రైలు బోగీ ఎప్పుడు తయారైంది.. ఏ రకమైన బోగీ అనే సమాచారం దీని గురించి తెలుసుకోవచ్చు. నెంబర్‌ను రెండు పార్టులుగా విభజించడం వల్ల దాని వెనక ఉన్న అర్థం తెలుసుకోవచ్చు. మొదటి రెండు నెంబర్లు బోగీ ఏ సంవత్సరంలో తయారు చేశారు అనేది తెలియజేస్తుంది. ఉదాహరణకు 97208 అని నెంబర్ ఉంటే.. 1997లో తయారుచేశారని అర్థం. ఇక 05497 అని ఉంటే 2025లో తయారైందని అర్థం. ఇక చివరి మూడు అంకెల విషయానికొస్తే.. అవి టైప్ ఆఫ్ బోగీని సూచిస్తాయి. అంటే జనరల్, ఏసీ కోచ్, స్లీపర్ కోచ్‌లను సూచిస్తుంది. ఉదాహరణకు చివరి మూడు అంకెలు 001 నుంచి 200 మధ్యలో ఉంటే ఏసీ క్లాస్ బోగీ అని అర్థం. సులువుగా గుర్తించొచ్చు..

ఇక 200 నుంచి 400 మధ్యలో ఉంటే స్లీపర్ క్లాస్ కోచ్‌గా చెప్పుకొవచ్చు. ఇక 400 నుంచి 600 మధ్యలో ఉంటే జనరల్ కోచ్ అని అర్థం. ఇక 600 నుంచి 700 మధ్యలో ఉంటే సెకండ్ క్లాస్ కోచ్‌గా చెప్పుకోవచ్చు. ఇక లాస్ట్ త్రీ డిజిట్స్ 800 కంటే ఎక్కువగా ఉంటే అది మెయిల్, జనరేటర్, ప్యాంట్రీ కోచ్ అని అర్థం. రైళ్లల్లో ప్రయాణాలు చేసేవారు వీటి గురించి తెలుసుకోవడం వల్ల మీ ప్రయాణం సులభతరం అవుతుంది. కోచ్‌లను సులువుగా గుర్తు పట్టవచ్చు. దీని ద్వారా వేగంగా బోర్డింగ్ అవ్వొచ్చు. వీటిని తెలుసుకోవడం వల్ల ప్రయాణికులకు చాలా

## రూ.5 లక్షల్లో మంచి బిజినెస్ స్టార్ట్ చేద్దాం అనుకుంటున్నారా? ఈ ప్లాన్ మీ కోసమే!



మన దేశంలో ఫర్నీచర్ వ్యాపారం వేగంగా అభివృద్ధి చెందుతోంది. గృహ, ఆఫీసు నిర్మాణాల పెరుగుదలతో డిమాండ్ అధికంగా ఉంది. రూ.5-20 లక్షల పెట్టుబడితో ప్రారంభించవచ్చు, ఆన్‌లైన్ విక్రయాలు కీలక పాత్ర పోషిస్తాయి. 20-40 శాతం లాభాల మార్జిన్‌తో ఇది స్థిరమైన ఆదాయ వనరుగా మారే అవకాశం ఉంది. దీబంఱఅవంం ×సము: రూ.5 లక్షల్లో మంచి బిజినెస్ స్టార్ట్ చేద్దాం అనుకుంటున్నారా?ఫర్నీచర్ వ్యాపారం మన దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఒకటిగా మారుతోంది. గృహ నిర్మాణాలు, అద్దె ఇళ్లు, ఆఫీసుల విస్తరణ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగానికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. సరైన ప్రణాళికతో ముందుకు వెళితే, ఈ వ్యాపారం స్థిరమైన ఆదాయ వనరుగా మారే అవకాశముంది. ఈ వ్యాపారం ప్రారంభించడానికి ముందుగా మార్కెట్‌ను అర్థం చేసుకోవడం కీలకం. మీ ప్రాంతంలో ఏ రకమైన ఫర్నీచర్‌కు ఎక్కువ డిమాండ్ ఉందో తెలుసుకోవాలి. ఇంటివాడుక ఫర్నీచర్, ఆఫీస్ ఫర్నీచర్ లేదా కస్టమ్ మేడ్ డిజైన్స్. చిన్న స్థాయిలో ప్రారంభించాలనుకుంటే, ఒక చిన్న షోరూమ్ లేదా వర్క్‌షాప్ ఏర్పాటు చేయవచ్చు. ప్రారంభ పెట్టుబడి సాధారణంగా రూ.5 లక్షల నుండి రూ.20 లక్షల వరకు ఉండవచ్చు.

ఇందులో షాప్ అద్దె, యంత్రాలు, ముడి సరుకు (ముఖ్యంగా కలప), కార్మిక ఖర్చులు, ప్రారంభ మార్కెటింగ్ ఖర్చులు ఉంటాయి. ప్రస్తుత కాలంలో ఆన్‌లైన్ విక్రయాలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. సోషల్ మీడియా, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా కస్టమర్లను చేరుకోవడం ద్వారా వ్యాపారాన్ని వేగంగా విస్తరించవచ్చు. ప్రత్యేకమైన డిజైన్లు, నాణ్యమైన తయారీ, సమయానికి డెలివరీ వంటి అంశాలు కస్టమర్ల విశ్వాసాన్ని పెంచుతాయి. లాభాల విషయానికి వస్తే, ఫర్నీచర్ వ్యాపారంలో మార్జిన్లు సాధారణంగా 20 శాతం నుంచి 40 శాతం వరకు ఉండవచ్చు.

కస్టమ్ డిజైన్ లేదా ప్రీమియం ఫర్నీచర్‌లో ఈ మార్జిన్లు ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అయితే ముడి సరుకు ధరల మార్పులు, కార్మికుల కొరత, డెలివరీ ఆలస్యం వంటి అంశాలు వ్యాపారంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. ఇక నష్టాల పరంగా చూస్తే, ప్రారంభ దశలో కస్టమర్ బేస్ ఏర్పడే వరకు ఆదాయం స్థిరంగా ఉండకపోవచ్చు. అలాగే నిల్వ నిర్వహణలో పొరపాట్లు జరిగితే నష్టాలు వచ్చే అవకాశం ఉంది. పోటీ కూడా ఈ రంగంలో ఎక్కువగా ఉండటం ఒక సవాలు.

# క్రీడలు

## బీసీసీఐ కీలక నిర్ణయం.. రెండు జట్లుగా విడిపోయిన టీమిండియా.. ఎందుకంటే?




రాబోయే అంతర్జాతీయ షెడ్యూల్ మేరకు బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి రెండు జట్లను బరిలోకి దింపాలని ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు దాదాపు 30 నుంచి 35 మంది ఆటగాళ్లో రెండు టీంలను తయారు చేయాలని రంగం సిద్ధం చేస్తోంది.

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతోంది. పెరుగుతున్న సిరీస్‌ల రద్దీ, యువ ఆటగాళ్లలో ఉన్న అపారమైన ప్రతిభను గుర్తించిన బోర్డు, ఒకే సమయంలో రెండు వేర్వేరు జట్లను అంతర్జాతీయ వేదికలపై బరిలోకి దింపేలా భారీ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఇది భారత క్రికెట్ భవిష్యత్తును మార్చే కీలక అడుగుగా భావిస్తున్నారు.

ఒకేసారి రెండు అంతర్జాతీయ జట్లు..

భారత జట్టులో చోటు కోసం ప్రస్తుతం తీవ్రమైన పోటీ నెలకొంది. ఐపీఎల్, దేశవాళీ క్రికెట్ ద్వారా ప్రతిభావంతులైన ఎందరో యువ ఆటగాళ్లు వెలుగులోకి వస్తున్నారు. వీరందరికీ అవకాశం కల్పించడం బీసీసీఐకి పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో, అంతర్జాతీయ షెడ్యూల్స్‌ను దృష్టిలో ఉంచుకుని కనీసం 30 నుంచి 35 మంది అగ్రశ్రేణి ఆటగాళ్లతో కూడిన భారీ జాబితాను సిద్ధం చేయాలని బోర్డు నిర్ణయించింది. దీని ద్వారా ఒకే సమయంలో రెండు వేర్వేరు దేశాలతో సిరీస్‌లు ఆడే అవకాశం ఉంటుంది.

ఆసియా గేమ్స్, వెస్టిండీస్ సిరీస్..

ప్రస్తుత సమాచారం ప్రకారం, రాబోయే ఆసియా క్రీడలు, వెస్టిండీస్ పర్యటన దాదాపు ఒకే సమయంలో వచ్చే అవకాశం ఉంది. అందుకే ఈ రెండు వేర్వేరు సిరీస్‌ల కోసం రెండు పటిష్టమైన జట్లను సిద్ధం చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతి లభించడమే కాకుండా, యువ ఆటగాళ్లకు అంతర్జాతీయ అనుభవం పొందే గొప్ప అవకాశం లభిస్తుంది.

శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ నాయకత్వం..?

రెండో జట్టు బాధ్యతలను భుజాన వేసుకునేందుకు శ్రేయస్ అయ్యర్ పేరు బలంగా వినిపిస్తోంది. ఐపీఎల్‌లో కోల్‌కతా జట్టును నడిపిస్తూ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అయ్యర్, సారథిగా కూడా తన సత్తా చాటుతున్నాడు. మరోవైపు సూర్యకుమార్ యాదవ్ లేదా ఇతర అనుభవజ్ఞులైన ఆటగాళ్లకు మరో జట్టు పగ్గాలు అప్పగించే అవకాశం ఉంది. ప్రధాన జట్టు ఒక సిరీస్ ఆడుతుండగా, రెండో జట్టు మరో దేశంతో పోటీ పడుతుంది.

# ముంబై గెలుపు బాట.. గుజరాత్‌పై భారీ విజయం







ముంబై గెలుపు బాట.. గుజరాత్‌పై భారీ విజయం వరుసగా నాలుగు ఓటముల తర్వాత ముంబై ఇండియన్స్ మళ్లీ గెలుపుబాట పట్టింది. సోమవారం ఇక్కడ పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో గుజరాత్ టైటాన్స్‌ను 99 పరుగుల తేడాతో చిత్తుచేసి భారీ విజయాన్ని నమోదుచేసింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై.. తిలక్ వర్మ (45 బంతుల్లో 101 నాటౌట్, 8 ఫోర్లు, 7 సిక్సులు), నమన్ ధీర్ (32 బంతుల్లో 45, 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించడంతో ఆ జట్టు 20 ఓవర్లకు 5 వికెట్లు నష్టపోయి 199 రన్స్ చేసింది. వరుసగా నాలుగు ఓటముల తర్వాత ముంబై ఇండియన్స్ మళ్లీ గెలుపుబాట పట్టింది. సోమవారం ఇక్కడ పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో గుజరాత్ టైటాన్స్‌ను 99 పరుగుల తేడాతో చిత్తుచేసి భారీ విజయాన్ని నమోదుచేసింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై.. తిలక్ వర్మ (45 బంతుల్లో 101 నాటౌట్, 8 ఫోర్లు, 7 సిక్సులు), నమన్ ధీర్ (32 బంతుల్లో 45, 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించడంతో ఆ జట్టు 20 ఓవర్లకు 5 వికెట్లు నష్టపోయి 199 రన్స్ చేసింది. ఛేదనలో టైటాన్స్ ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేదు. ముంబై బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టి ఆ జట్టును 15.5 ఓవర్లలో 100 పరుగులకే కట్టడిచేశారు. వాషింగ్టన్ సుందర్ (26) టాప్ స్కోరర్. మ్యాచ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన అశ్వని కుమార్ (4/24) నాలుగు వికెట్లు తీయగా ఘజన్‌ఫర్, మిచెల్ శాంట్నర్ తలా రెండు వికెట్లు పడగొట్టి టైటాన్స్‌ను కోలుకోనీయకుండా చేశారు. హ్యాట్రిక్ విజయాల తర్వాత టైటాన్స్ మళ్లీ ఓడగా ఆ జట్టుకు టోర్నీలో ఇది మూడో పరాభవం.

తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై.. రబాడా (3/33) విజృంభణతో పవర్ ప్లేలో డికాక్ (13), డానిష్ (2), సూర్యకుమార్ (15) వికెట్లను కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్రమంలో నమన్‌తో కలిసి తిలక్ ముంబై ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించాడు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 52 పరుగులు జోడించగా నమన్ నిష్క్రమించినా హార్దిక్ (15)అండగా తిలక్ రెచ్చిపోయాడు. 22 బంతుల్లో 19 పరుగులే చేసిన అతడు.. ప్రసిద్ధ్ 15వ ఓవర్లో గేర్ మార్చి 6, 4, 4 బాదాడు. అదే ఊపులో రషీద్ ఓవర్లోనూ రెండు బౌండరీలు రాబట్టిన అతడు.. అశోక్ 18వ ఓవర్లో మూడు సిక్సులు, రెండు బౌండరీలు దంచాడు. ఆఖరి ఓవర్లోనూ రెండేసి సిక్సులు, ఫోర్లతో 22 రన్స్ రాబట్టి తన ఐపీఎల్ కెరీర్‌లో మొదటి శతకాన్ని నమోదుచేశాడు.

# భరతమాత మందిరం నందు మే నెల ఒకటి నుండి సుందరకాండ ప్రవచన సప్తాహం.

**కర్నూలు జిల్లా కేంద్రం తెహెల్కా న్యూస్ :**మే నెల ఒకటి నుండి ఏడవ తేదీ వరకు కర్నూలు నగరం, నాగిరెడ్డి రెవిన్యూ కాలనీలో వెలసిన శ్రీ భరతమాత మందిరం నందు ప్రసిద్ధ ఉపన్యాసకులు, మధుర వాచస్పతి గుంటూరు జిల్లా, నంబూరు కాళీవనాశ్రమ ప్రధాన పౌరాణికులు శ్రీనివాస రామానుజ దాసుచే శ్రీమద్రామాయణంలోని సుందరకాండపై ప్రవచన సప్తాహం ఏర్పాటు చేసినట్లు విష్ణు సహస్ర నామ బృందం అధ్యక్షులు మల్లెల పెద్ద పుల్లారెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ లను విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పి. కోటేశ్వరరావు, లలితా పీఠం పీఠాధిపతులు సుబ్రహ్మణ్యం స్వామి, తి.తి.దే.హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి తదితరులతో ఆవిష్కరింప చేశారు. సుందరకాండ పారాయణం, శ్రవణం వలన కష్టాలను అధిగమించే శక్తి, ధైర్యం కలుగుతాయని, ఈనాటి సమాజానికి, ప్రత్యేకించి యువతకు హనుమంతుని కార్యదీక్ష, సీతమ్మ చూపించిన ధైర్యసాహసాలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నదని, అందుకే ఈ కార్యక్రమాన్ని వారం రోజులపాటు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, భరతమాత సేవా సమితి అధ్యక్షులు సందడి మహేశ్వర్, భరతమాత సేవా సమితి కార్యదర్శి అయోధ్య శ్రీనివాసరెడ్డి, కోశాధికారి మల్లెల పెద్ద పుల్లారెడ్డి, సహ కార్యదర్శి తూముకుంట ప్రతాపరెడ్డి, కార్యవర్గ సభ్యులు శివ శంకర్ రెడ్డి, చంద్రారెడ్డి, నారాయణరెడ్డి,



లావణ్య, అర్చకులు భరద్వాజ్ శర్మ, , శకుంతల, పద్మావతి కాత్యాయనీ, శ్రీలక్ష్మి, విశ్వహిందూ పరిషత్ మందిర అర్చక పురోహిత జిల్లా ప్రముఖ్ శివకోటి చంద్రశేఖర్, వెల్దుర్తి అభయాంజనేయ స్వామి దేవస్థానం ధర్మకర్త రామాంజనేయులు, బొమ్మిరెడ్డిపల్లి శివాలయం ధర్మకర్త లక్ష్మీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం వ్యాసతీర్థ చలివేంద్రం ప్రారంభం



మంత్రాలయం తెహెల్కా న్యూస్ : – వేసవి లో భక్తులు, గ్రామ ప్రజలు సౌకర్యార్థం దాహం తీర్చేందుకు రాజా ఎస్ గిరియాచార్యులు, అప్రమేయ చార్ అధ్వర్యంలో సొంతంగా వ్యాస ఆశ్రమ తరుపున చలివేంద్రం ఏర్పాటు చేశారు. సోమవారం ఈ చలివేంద్రాన్ని శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుధేంద్ర తీర్థులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడంతో రాఘవేంద్ర స్వామి దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజా ఎస్ గిరియాచార్యులు కుటుంబ సభ్యులు భారతి బాయి, , కృష్ణ కౌసిక్, శిరీష్ జోషి, అనంత స్వామి, మురళీ స్వామి, వరద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో విశేష పాత్ర పోషించిన మహాత్ముడు.

## మహాత్మా బసవేశ్వర 893వ, జయంతి సందర్భంగా ఘన నివాళి -- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

**ఎల్బీనగర్, ఏప్రిల్ 20,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**సమాజంలో కులవ్యవస్థ,వర్ణవివక్ష,లింగ వివక్షలను గట్టిగా వ్యతిరేకించిన అభ్యుదయవాది మహాత్మా బసవేశ్వరుడు అని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కొనియాడారు.ఈ రోజు వనస్థలిపురంలోని సంపూర్ణ డబల్ బెడ్ రూమ్ వద్ద వనస్థలిపురం వీరశైవ లింగయత్ సమాజం అధ్యక్షులు దీపావళి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వారి 893వ జయంతి ఉత్సవాల సందర్భంగా బసవేశ్వరుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వారు 1134 సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రంలోని బాగేవాడిలో మాదిరాజు,మాదలంబిక దంపతులకు బసవేశ్వరుడు జన్మించారని తెలిపారు.వేద పండితుల కుటుంబంలో జన్మించిన ఆయన,కళ్యాణ రాజధానిలో ప్రధానమంత్రిగా పనిచేసి సమాజ సేవలో విశేష పాత్ర పోషించారని చెప్పారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బసవేశ్వరుడు చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు.చిన్ననాటి నుంచే సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని,అంటరానితనాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు.వీరశైవ ధర్మాన్ని ప్రచారం చేసి,మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని వివరించారు.ఇట్టి



కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,ముద్దగొని సతీష్ కుమార్ గౌడ్,కిరణ్ మరియు నాయకులు సంఘ సభ్యులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మా బసవేశ్వర 893వ, జయంతి సందర్భంగా ఘన నివాళి -- ముద్దగౌని రామ్మోహన్ గౌడ్.



**ఎల్బీనగర్, ఏప్రిల్ 20,తేహెల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** మహాత్మా బసవేశ్వర 893వ జయంతి సందర్భంగా వనస్థలిపురం రైతు బజార్ వద్ద వీర శైవ లింగాయత్ సమాజం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్.బి.నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిధులుగా విచ్చేసి మహాత్మా బసవేశ్వర విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు... ఈ సందర్భంలో వనస్థలిపురం బసవేశ్వర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మానెగారి ప్రభాకర్, ఉపాధ్యక్షులు దీపావళి శ్రవణ్ కుమార్, కుషాల్ కుమార్,విజయ్ పాటిల్, సంతోష్ కుమార్, బాలు తదితరులున్నారు...

# పహల్గామ్ ఉగ్రదాడి ఘటనకు ఏడాది.. బాధితులను వెంటాడుతున్న పీడకల

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో ఉన్న బైసారన్ మైదానంలో జరిగిన ఉగ్రదాడికి ఏప్రిల్ 22, బుధవారానికి ఒక సంవత్సరం పూర్తవుతుంది. ఒక సంవత్సరం ముగుస్తున్నా.. ఉగ్రమూకల హింస వెంటాడుతూనే ఉంది. ప్రాణాలతో బయటపడినవారు, వారి కుటుంబాలు ఇప్పటికీ తీవ్రమైన మానసిక క్షోభను ఎదుర్కొంటున్నాయి.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22, 2025న జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' (ఀ=ఖీ) ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. మతపరమైన గుర్తింపు ఆధారంగా ఉగ్రవాదులు పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని .. విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మతం అడిగి మరి.. వారి కుటుంబ సభ్యుల కళ్లెదుటే అతి సమీపం నుండి కాల్చి చంపారు ఉగ్రమూకలు.. ఈ ఉగ్ర దాడిలో 25 మంది పర్యాటకులు.. స్థానిక వ్యక్తి మరణించారు. ఈ దాడిపై చీ×ూ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఈ ఘటనలో పాల్గొన్న ఉగ్రవాదులను భద్రతా బలగాలు ఇప్పటికే హతమార్చాయి.. ఉగ్రవాదులకు సహకరించిన వారిని పోలీసులు అరెస్టు చేసి.. విచారణ జరుపుతున్నారు. ఆ తర్వాత జరిగిన ఆపరేషన్ సింధూర్, భారత్ ఉ పాకిస్తాన్ మధ్య జరిగిన పరిణామాలు, ఉగ్రవాదుల హతం.. గురించి అందరికీ తెలిసిందే..

అయితే.. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో ఉన్న బైసారన్ మైదానంలో జరిగిన ఉగ్రదాడికి ఏప్రిల్ 22, బుధవారానికి ఒక సంవత్సరం పూర్తవుతుంది. ఒక సంవత్సరం ముగుస్తున్నా.. ఉగ్రమూకల హింస వెంటాడుతూనే ఉంది. ప్రాణాలతో బయటపడినవారు, వారి కుటుంబాలు ఇప్పటికీ తీవ్రమైన మానసిక క్షోభను ఎదుర్కొంటున్నాయి. కళ్లెదుటే.. భర్త, కొడుకు.. సొంత కుటుంబసభ్యులను పోగొట్టుకున్న బాధిత కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తూనే ఉన్నాయి.. బైసారన్ మైదానంలో కళ్లముందు జరిగిన ఈ ఘోరాన్ని తలచుకుని.. ఇప్పటికీ.. ఉలిక్కిపడుతున్నాయి. పలు జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. పహల్గామ్ బాధితులు.. తమ వేదనను ఉ మానసిక క్షోభను పంచుకున్నాయి..

**చెరిగిపోని జ్ఞాపకాలు**

చాలా కుటుంబాలకు, ఆ గాయం పదే పదే తిరగబెడుతుంది. దాడికి సంబంధించిన ప్రభుత్వ ప్రకటన, పోలీసుల తాజా సమాచారం, లేదా సోషల్ మీడియా కంటెంట్ వచ్చినప్పుడల్లా.. కళ్లముందు జరిగిన ఘోరం.. జ్ఞాపకాలను తలుచుకుని కన్నీరుమున్నీరవుతున్నారు. అంతేకాకుండా.. భారత్ శత్రుదేశం పాక్ పై చేసిన ఆపరేషన్ సింధూర్ కూడా గుర్తుకువస్తుంది.

ప్రజల దృష్టి మళ్లిపోయినప్పటికీ, తమ దుఃఖం ఏమాత్రం మారలేదని ఆ కుటుంబాలు చెబుతున్నాయి. ఆ రోజు ఉన్నంత తీవ్రంగానే ఆ గాయం ఇప్పటికీ నిలిచి ఉందని పేర్కొంటున్నారు.

**ఐషాన్య.. న్యాయం కోసం పోరాటం**

కాన్పూర్ వ్యాపారవేత్త శుభం ద్వివేది భార్య అయిన ఐషాన్య, తన కళ్లెదుటే తన భర్తను కాల్చి చంపడం చూసింది. వారికి పెళ్లై కేవలం రెండు నెలలే అయింది. తనను కూడా చంపమని ఆమె దుండగులను వేడుకుంది, కానీ వాళ్లు వినలేదు. ఆ రోజు మొదటగా హత్యకు గురైన వారిలో శుభం కూడా ఒకడు. ప్రస్తుతం కాన్పూర్‌లోని శ్యామ్ నగర్‌లో తన అత్తమామలతో నివసిస్తున్న ఐషాన్య, తన జీవితం స్తంభించిపోయిందని చెబుతోంది. "శుభంను గుర్తు చేసుకోని రోజంటూ లేదని.. ఇప్పటికీ.. ఆ ఘోరం గుర్తుందని" అని ఆమె అంటున్నారు.. ఐషాన్యకు ప్రభుత్వ ఉద్యోగం, బాధితులకు అమరవీరుల హోదా వంటి తమ డిమాండ్లు నెరవేరాలని ఆ కుటుంబం ఇప్పటికీ ఎదురుచూస్తోంది. వారు ఆర్థిక పరిహారం కోరలేదు. దాడి తర్వాత నాయకులు వాగ్దానం చేసిన మద్దతు ఇప్పుడు కనుమరుగైందని ఆమె



పేర్కొన్నారు. "ఇతరులకు ఆ ఘటన మరుగున పడిపోయి ఉండవచ్చు, కానీ మాకు మాత్రం ఆ బాధ ఏమాత్రం తగ్గలేదు," అని ఆమె తెలిపారు.. ప్రస్తుతానికి, న్యాయం పొందడమే తన ఏకైక లక్ష్యమని ఆమె చెబుతోంది.

**మౌనాన్ని ఎంచుకుంటున్న కుటుంబాలు**

జైపూర్‌లో, నీరజ్ ఉధ్వానీ కుటుంబం మౌనంగా రోదిస్తోంది.. ఈ యాత్రకు వెళ్లమని సూచించిన అతని 70 ఏళ్ల తల్లి ఇప్పుడు ఇంట్లోనే ఉంటుండగా, కుటుంబంలోని మిగతా సభ్యులు ఆ జ్ఞాపకాలను నెమరువేసుకోవడం మానుకున్నారు. వారు ఆ దాడి గురించి మాట్లాడటం కంటే ప్రార్థనల ద్వారా అతన్ని స్మరించుకోవడానికే ఇష్టపడుతున్నారు. వారికి జీవితం ముందుకు సాగడం ఒక బలవంతపు ప్రయత్నంగా మారింది. కాలం ఆగిపోయినట్లుగా, అతని వస్తువులు ముట్టుకోకుండానే ఉన్నాయి.

**తీవ్రంగా కుంగిపోయి..**

గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో, పర్మార్ కుటుంబం యతేష్ పర్మార్, అతని 16 ఏళ్ల కుమారుడు సుమిత్‌ను కోల్పోయింది. ఈ విషాదం వారి జీవన విధానాన్ని మార్చేసింది. ఆ ఉమ్మడి కుటుంబం ఇప్పుడు కలిసి ప్రయాణాలు చేయడం లేదు. వారు ప్రమాదాలకు దూరంగా ఉంటూ, మరింత జాగ్రత్తగా జీవిస్తున్నారు. హత్యను కళ్లారా చూసిన యతేష్ భార్య, సుమిత్ తల్లి, ఆ ఘటన తాలూకు ప్రభావంతో తీవ్రంగా కుంగిపోయి, తన సాధారణ జీవితానికి దూరమయ్యారు.

**మనోవేదనతో.. భరత్ కుటుంబం**

బెంగళూరులో, భరత్ భూషణ్ కుటుంబానికి ఈ నష్టం వారి జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. కుటుంబంతో కలిసి విహారయాత్రకు వెళ్లినప్పుడు అతను హత్యకు గురయ్యాడు. దాడి జరిగిన తర్వాత అతని భార్య సుజాత, అతని సోదరుడు ప్రీతమ్‌కు ఫోన్ చేసి, భరత్‌ను ఎలా కాల్చి చంపారో వివరించింది. తన చివరి క్షణాల్లో, భరత్ తన కుటుంబం క్షేమం కోసం వేడుకున్నాడు. సుజాత తన భర్తతో కలిసి ప్రారంభించాలనుకున్న క్లినిక్‌ను ప్రారంభించాలని ఆశిస్తోంది. వారు ఆ నష్టాన్ని భరిస్తూనే, కుటుంబసభ్యులందరూ.. ఒకరికొకరు తోడుగా ఉంటూ, జీవితాన్ని రోజుకో అడుగుగా గడుపుతున్నారు.

**ప్రతిరోజూ వెంటాడే మానసిక ఆఘాతం**

58 ఏళ్ల సుశీల్ నథానియల్ భార్య అయిన జెన్నిఫర్‌కు ఆ జ్ఞాపకాలు ఏమాత్రం మసకబారలేదు. దాడి సమయంలో, సుశీల్ ఆమెను ఒక చెట్టు వెనుకకు నెట్టి రక్షించడానికి ప్రయత్నించాడు. ఆ తర్వాత ఆమె ఆ చల్లని లోయలో అతని శరీరం పక్కన కదలలేని స్థితిలో పడి ఉంది. మేల్కొని చూసేసరికి అతను నిర్జీవంగా పడి ఉండటం, రక్తం కారడం, ఇంకా తుపాకీ కాల్పుల శబ్దం ప్రతిధ్వనిస్తూ ఉండటం ఆమెకు గుర్తున్నాయి.ఒక సంవత్సరం తర్వాత, ఇండోర్‌లోని తమ ఇంట్లో జెన్నిఫర్ ఆ క్షణాలను నెమరువేసుకుంటూనే ఉంది. ఆమె ఇతరులపై ఆధారపడి బతుకుతోందని, తరచుగా మతిమరుపుకు గురవుతోందని ఆమె కొడుకు ఆస్టెన్ అంటున్నాడు. ఆమె ఎప్పుడూ ఒంటరిగా ఉండకుండా ఆ కుటుంబం జాగ్రత్త తీసుకుంటుంది. వారికి తోడుగా ఉండేందుకు ఆమె కూతురు ఆకాంక్ష ఇండోర్‌కు వచ్చేసింది. ఆ దాడి నథానియల్ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది.. కొడుకు ఆస్టెన్ ఇప్పుడు ఇంటి బాధ్యతను మోస్తున్నాడు. విదేశాల్లో చదువుకోవాలనే ప్రణాళికలను పక్కన పెట్టాడు.

ఇరుగుపొరుగువారు, వివిధ వర్గాల ప్రజల నుండి మద్దతు లభించింది, కానీ అధికారిక సహాయం పరిమితంగానే ఉంది. తనకు ఉద్యోగం ఇస్తామని వాగ్దానం చేశారని, కానీ తన తల్లికి అప్పటికే ప్రభుత్వ ఉద్యోగం ఉన్నందున ఆ తర్వాత దానిని నిరాకరించారని ఆస్టెన్ చెబుతున్నాడు.వివిధ నగరాల్లో.. ఉన్న బాధిత కుటుంబాల్లో అన్ని కథలు దాదాపు ఇలానే ఉన్నాయి. దుఃఖం వివిధ రూపాల్లో వ్యక్తమవుతోంది.. మౌనం, ఒంటరితనం లేదా మామూలుగా కనిపించడానికి చేసే రోజువారీ పోరాటం.. ఇలా పహల్గామ్ ఘటన ఏదో రకంగా బాధిత కుటుంబాలను మనోవేదనకు గురిచేస్తోంది. కొందరు న్యాయం కోసం ఎదురు చూస్తుండగా.. మరికొందరికి, మనుగడ సాగించడమే ఒక సవాలుగా మారింది.

దాడి జరిగిన ఒక సంవత్సరం తర్వాత, పహల్గామ్ పచ్చిక బయళ్ళు తిరిగి ప్రశాంతంగా మారినప్పటికీ, ప్రాణాలతో బయటపడిన వారికి ఆ గాయం వారి జీవితంలోని ప్రతి రోజును ప్రభావితం చేస్తూనే ఉంది.. వెంటాడుతూనే ఉంది.పచ్చని అందాలతో పరవశించే పహల్గాం సోయగం.. సరిగ్గా ఏడాది క్రితం నెత్తురోడింది. ఉగ్రవాదులు చేసిన గాయం మానడానికి సమయం పడుతున్నా.. భయాన్ని చీల్చుకుంటూ పర్యాటకులు మళ్లీ లోయలో అడుగుపెడుతున్నారు. గతేడాది ఏప్రిల్ 22న జరిగిన ఆ చీకటి ఘటనకు ఏడాది పూర్తవుతున్న వేళ.. పహల్గాం పాత వైభవం కోసం పరితపిస్తోంది. ప్రస్తుతం పహల్గాం పరిస్థితి ఎలా ఉందో తెలుసుకుందాం..సరిగ్గా ఏడాది క్రితం జరిగిన ఆ చేదు జ్ఞాపకం నుండి పహల్గాం నెమ్మదిగా కోలుకుంటోంది. 2025 ఏప్రిల్ 22న పహల్గాంలోని లిటిల్ స్విట్జర్లాండ్‌గా పిలిచే బైసారన్ మైదానంలో జరిగిన ఉగ్రదాడి పర్యాటక రంగాన్ని కుదిపేసింది. ఆ దాడిలో 25 మంది పర్యాటకులు, ఒక స్థానిక పోనీవాలా ప్రాణాలు కోల్పోయారు. అయితే ఆ ఘోర సంఘటన జరిగి ఏడాది పూర్తవుతున్న తరుణంలో భయం నీడలను వీడి పర్యాటకులు మళ్లీ ఈ అందమైన ప్రాంతానికి చేరుకుంటున్నారు.

పర్యాటకమే జీవనాధారంగా ఉన్న పహల్గాంలో ఆర్థిక మాంద్యం స్పష్టంగా కనిపిస్తోంది. స్థానిక వ్యాపారుల మాటల్లో ఆ వేదన స్పష్టమవుతోంది. పహల్గాం హోటల్స్ అసోసియేషన్ అధిపతి జావేద్ బుర్జా తెలిపిన వివరాల ప్రకారం.. పర్యాటకులు పగటిపూట వచ్చి వెళ్తున్నారు తప్ప, రాత్రి బస చేయడానికి సాహసించడం లేదు. పర్యాటకులను ఆకర్షించడానికి గదుల ధరలను 50శాతం నుండి 60శాతం వరకు తగ్గించినప్పటికీ, ఆక్యుపెన్సీ రేటు ఆశాజనకంగాలేదు.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com